# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** కేంద్ర గణాంక కార్యాలయం (సీఎస్ఓ) గణాంకాల ప్రకారం 2018 - 19 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబరు- డిసెంబరు) లో భారత స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది? (గత అయిదు త్రైమాసికాల్లో ఇదే కనిష్ఠ స్థాయి)

1) 6.2% 2) 6.4% 3) 6.6% 4) 6.8%

**2.** కింది అంశాల్లో సరైనవాటిని గుర్తించండి.

ఎ) విద్యుత్, హైబ్రిడ్ వాహనాలను ప్రోత్సహించడం కోసం రూ.10,000 కోట్ల ఫేమ్-2 పథకానికి కేంద్ర మంత్రి మండలి 2019, ఫిబ్రవరి 28న ఆమోదం తెలిపింది.

బి) 2019, ఏప్రిల్ 1 నుంచి మూడేళ్లపాటు ఈ పథకం అమలు అవుతుంది.

సి) 2015, ఏప్రిల్ 1న రూ.895 కోట్లతో 'ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్' (ఫేమ్-1) పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది.

డి) ఫేమ్- 2 ద్వారా 10 లక్షల విద్యుత్ ద్విచక్ర వాహనాలు, 5 లక్షల త్రిచక్ర వాహనాలు, 55,000 విద్యుత్ కార్లు, 7,000 విద్యుత్ బస్సుల కొనుగోలుకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే
3) ఎ, సి, డి మాత్రమే 4) పైవన్నీ

**3.** 'పోషణ్ అభియాన్' మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పోషకాహార మిషన్‌ను మరింత ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా 'పోషణ్ పఖ్వాడా' కార్యక్రమాన్ని 2019లో ఎప్పుడు నిర్వహించాలని కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది?

1) మార్చి 1 - 15 2) మార్చి 8 - 22
3) మార్చి 10 - 24 4) మార్చి 17 - 31

**4.** తపాల బిళ్లల సేకరణను ఒక అభిరుచిగా చేసుకునేందుకు యువతను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఏది?

1) దీన్‌దయాళ్ స్పర్శ్ యోజన 2) మహాత్మాగాంధీ స్పర్శ్ యోజన
3) వల్లభాయ్ పటేల్ స్పర్శ్ యోజన 4) బీఆర్ అంబేడ్కర్ స్పర్శ్ యోజన

**5.** ఆధార్ నంబర్‌ను గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా మొబైల్ సిమ్‌కార్డు, బ్యాంకు ఖాతాలకు స్వచ్ఛందంగా వినియోగించుకునేందుకు వీలు కల్పించే ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏ రోజున ఆమోదం తెలిపారు?

1) 2019, మార్చి 1 2) 2019, మర్చి 2
3) 2019, మార్చి 3 4) 2019, మార్చి 4

**6.** దేశవ్యాప్తంగా మెట్రో, బస్, టోల్, పార్కింగ్ తదితర రవాణా సంబంధ ఛార్జీల చెల్లింపునకు 'జాతీయ సార్వత్రిక ప్రయాణ కార్డు' (నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్)ను ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్‌లో ఎప్పుడు ఆవిష్కరించారు?

1) 2019, మార్చి 4 2) 2019, మార్చి 5
3) 2019, మార్చి 6 4) 2019, మార్చి 7

**జవాబులు:** 1-3; 2-4; 3-2; 4-1; 5-3; 6-1.

# అంతర్జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవాటిని గుర్తించండి.

ఎ) అబుదాబిలో జరిగిన అరబ్‌దేశాల ప్రతిష్ఠాత్మక ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ (ఓఐసీ) రెండు రోజుల సదస్సుకు భారత్ తరఫున విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ హాజరయ్యారు.

బి) 2019, మార్చి 1న జరిగిన ఓఐసీ విదేశాంగ మంత్రుల సమావేశంలో విశిష్ట అతిథిగా సుష్మాస్వరాజ్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సదస్సులో భారత ప్రతినిధి పాల్గొని ప్రసంగించడం ఇదే మొదటిసారి. భారత్‌ను ఆహ్వానించకూడదని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా సభ్యదేశమైన పాకిస్థాన్ ఈ సమావేశాన్ని బహిష్కరించింది.

సి) 1969లో ఏర్పాటుచేసిన ఓఐసీలో 57 ముస్లిం దేశాలు సభ్య దేశాలుగా ఉన్నాయి. యూఏఈ ఆహ్వానం మేరకు సుష్మా స్వరాజ్ తాజా సమావేశానికి హాజరయ్యారు.

డి) 1969లో మొరాకో రాజధాని రబత్‌లో జరిగిన ఓఐసీ ప్రారంభ సమావేశాలకు భారత్‌కు ఆహ్వానం లభించింది. ఇందిరాగాంధీ మంత్రి వర్గంలో సీనియర్ మంత్రి అయిన ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అక్కడికి వెళ్లారు. ఆయన రాకపై పాకిస్థాన్ అభ్యంతరం చెప్పడంతో ఆ సమావేశంలో పాల్గొనకుండానే వెనక్కివచ్చారు. ఈ ఘటన తర్వాత తాజాగా భారత్‌ను తిరిగి ఆహ్వానించారు.

1) ఎ, బి మాత్రమే　　2) ఎ, బి, సి మాత్రమే

3) ఎ, బి, డి మాత్రమే　　4) పైవన్నీ

**2.** ప్రపంచంలో హెచ్ఐవీని జయించిన రెండో వ్యక్తిగా ఇటీవల ఏ దేశస్థుడు వార్తల్లో నిలిచారు?

1) బ్రిటన్　　2) అమెరికా　　3) ఫ్రాన్స్　　4) రష్యా

**3.** 2019లో కృత్రిమ సూర్యుడిని తయారు చేయనున్నట్లు ప్రకటించిన ఏ దేశం ఈ ప్రయోగానికి అవసరమయ్యే 'హెచ్ఎల్-2 ఎం టోకమక్' పరికరాన్ని ఇటీవల రూపొందించింది?

1) అమెరికా　　2) చైనా　　3) రష్యా　　4) బ్రిటన్

**4.** వాణిజ్య ఉద్రిక్తతలు, రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, బ్రెగ్జిట్ తదితర అంశాల నేపథ్యంలో 2019కి ప్రపంచ జీడీపీ వృద్ధి అంచనాలను ఓఈసీడీ (ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ) 3.5శాతం నుంచి ఎంతకు తగ్గించింది?

1) 3.4%　　2) 3.3%　　3) 3.2%　　4) 3.1%

**5.** పాకిస్థాన్ పౌరులకు జారీచేసే వీసా పరిమితిని అయిదేళ్ల నుంచి ఎంత కాలానికి తగ్గిస్తూ ఇటీవల అమెరికా నిర్ణయం తీసుకుంది?

1) నాలుగేళ్లు　　2) మూడేళ్లు　　3) రెండేళ్లు　　4) ఏడాది

**6.** ఆర్థిక భాగస్వామ్యం, విద్య, ఆరోగ్యప్రద జీవనం, రాజకీయ ప్రాతినిధ్యాల ఆధారంగా 149 దేశాల స్థితిగతులను విశ్లేషించి ప్రపంచ ఆర్థిక వేదిక ఇటీవల రూపొందించిన అంతర్జాతీయ లింగ వ్యత్యాస సూచీలో భారత్ ఎన్నో స్థానంలో ఉంది?

1) 104　　2) 106　　3) 108　　4) 110

**జవాబులు:** 1-4; 2-1; 3-2; 4-2; 5-4; 6-3.

## రాష్ట్రీయం

**1.** తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి మహిళా పోలీసు కమెండోల బృందాన్ని ఇటీవల ఏ పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటుచేశారు?

1) కరీంనగర్　　2) సైబరాబాద్　　3) ఖమ్మం　　4) వరంగల్

**2.** 2017, అక్టోబరు నుంచి 2018, అక్టోబరు వరకు దేశంలోని ఏ మూడు రాష్ట్రాల్లో దాదాపు 21 వేల మంది తక్కువ బరువుతో పుట్టిన శిశువులను గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది?

1) ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్　　2) తెలంగాణ, ఉత్తర్ ప్రదేశ్, ఝార్ఖండ్

3) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు　　4) పశ్చిమ్‌బంగ, ఒడిశా, ఉత్తర్ ప్రదేశ్

**3.** తెలంగాణ పురావస్తు శాఖ అధికారులు అల్వాన్‌పల్లిలోని గొల్లత్తగుడి ఆలయ పూర్వ వైభవానికి చర్యలు చేపట్టాలని ఇటీవల నిర్ణయించారు. జైనుల ప్రధాన కేంద్రంగా వర్ధిల్లి, సుమారు 60 అడుగుల ఎత్తులో పూర్తిగా ఇటుకలతో నిర్మితమైన ఈ ఆలయం ఏ జిల్లాలో ఉంది?

1) ఆదిలాబాద్ 2) మహబూబ్‌నగర్ 3) కరీంనగర్ 4) నల్గొండ

**4.** ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు (ఈడబ్ల్యూఎస్), కాపులకు విద్య, ఉపాధి అవకాశాల్లో అయిదు శాతం చొప్పున రిజర్వేషన్లు వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజున ఉత్తర్వులు జారీ చేసింది?

1) 2019, మార్చి 7 2) 2019, మార్చి 8

3) 2019, మార్చి 9 4) 2019, మార్చి 10

**5.** జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) బెంచ్‌ను ఏ నగరంలో ఏర్పాటు చేసేందుకు 2019 మార్చిలో కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది?

ఎ) అమరావతి, ఆంధ్రప్రదేశ్ బి) ఇండోర్, మధ్యప్రదేశ్

సి) జైపూర్, రాజస్థాన్ డి) కటక్, ఒడిశా

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

**6.** సౌదీ అరేబియాలో భారత రాయబారిగా నియమితులైన హైదరాబాద్‌కు చెందిన సీనియర్ దౌత్యవేత్తను గుర్తించండి.

1) డాక్టర్ అవజ్ సయీద్ 2) డాక్టర్ అబ్రహాం యూసఫ్

3) డాక్టర్ ఔసాఫ్ సయీద్ 4) డాక్టర్ అబ్దుల్ సమద్

**7.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 2019, మార్చి 8న దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక నారీశక్తి పురస్కారం స్వీకరించిన ఏపీ మహిళా క్షురకుల సంఘం అధ్యక్షురాలు ఎవరు?

1) బలిజేపల్లి శ్యామల 2) పంతంగి ప్రభావతి

3) గాదం లక్ష్మీకుమారి 4) కగ్గనపల్లి రాధాదేవి

**జవాబులు:** 1-1; 2-1; 3-2; 4-2; 5-2; 6-3; 7-4

## ఇతరాలు

**1.** కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 2019, మార్చి 1న ఏ నగరంలో నూతనంగా నిర్మించిన జాతీయ దర్యాప్తు సంస్థ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ - ఎన్ఐఏ) కార్యాలయాన్ని ప్రారంభించారు?

ఎ) హైదరాబాద్ బి) గువహటి సి) లఖ్‌నవూ డి) కొచ్చి

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) ఎ, బి, సి డి మాత్రమే 4) పైవన్నీ

**2.** ప్రఖ్యాత అవ్లాన్ అంతర్జాతీయ ఎయిర్ షో - 2019ని ఇటీవల ఏ దేశంలో నిర్వహించారు?

1) అమెరికా 2) జర్మనీ 3) ఫ్రాన్స్ 4) ఆస్ట్రేలియా

**3.** ఇటీవల పాకిస్థాన్ చేతికి బందీగా చిక్కి, రెండు రోజుల అనంతరం విముక్తి పొందిన మిగ్ - 21 పైలట్, వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ఏ రాష్ట్రానికి చెందినవారు?

1) తమిళనాడు 2) ఉత్తర్ ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

**4.** అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ కుమారుడు హమ్జాబిన్ లాడెన్ ఆచూకీ తెలిపినవారికి ఎంత నగదు బహుమతి ఇస్తామని అమెరికా ప్రకటించింది?

1) 5 లక్షల డాలర్లు 2) 10 లక్షల డాలర్లు

3) 15 లక్షల డాలర్లు 4) 20 లక్షల డాలర్లు

**5.** 2019, మార్చి 2న దిల్లీలో జరిగిన 'కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ ఇండియా ఎక్స్‌పో-2019'లో ప్రసంగిస్తూ 2019-20 ఆర్థిక సంవత్సరాన్ని 'సాంకేతిక నిర్మాణ సంవత్సరం'గా ఎవరు ప్రకటించారు?

1) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

2) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

3) ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

4) గృహనిర్మాణ శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి

**6.** 2022లో ఏ నగరంలో జరిగే 19వ ఆసియా క్రీడల్లో క్రికెట్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా (ఓసీఏ) ఇటీవల నిర్ణయించింది?

(2010, 2014 ఆసియా క్రీడల్లో నిర్వహించిన క్రికెట్‌ను 2018 క్రీడల్లో తొలగించారు)

1) ఇంచియోన్, దక్షిణకొరియా
2) బ్యాంకాక్, థాయ్‌లాండ్
3) హాంగ్జౌ, చైనా
4) మనీలా, ఫిలిప్పీన్స్

**7.** 89వ జెనీవా ఇంటర్నేషనల్ ఆటో షో-2019 వేదిక?

1) జర్మనీ
2) ఫ్రాన్స్
3) అమెరికా
4) స్విట్జర్లాండ్

**జవాబులు:** 1-2; 2-4; 3-1; 4-2; 5-2; 6-3; 7-4.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net